## వ్యక్తిని కొట్టి చంపిన ఇద్దరు నిందితుల అరెస్టు


మాట్లాడుతున్న ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

శివ్వంపేట, సెప్టెంబర్9 ప్రభాతవార్త: వ్యక్తిని దారుణంగా కొట్టి చంపిన కేసులో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం కేసుకు సంబంధించిన వివరాలు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి తూప్రాన్ డీఎస్పీ కార్యాలయంలో వెల్లడించారు. ఈ నెల 4వ తేదీన రాత్రి సమయంలో మండలంలోని గోమారం గ్రామానికి చెందిన గంగిరెడ్డి తిరుపతిరెడ్డి, పందిముక్కల మణికంఠగౌడ్‌లు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తిని దొంగగా భావించి చేతులతో ఇష్టం వచ్చినట్లు కొట్టి గాయపరచడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. అనుమానాస్పద కేసు నమోదులో దర్యాప్తులో ఇద్దరు వ్యక్తుల బండారం బయటపడింది. దీంతో నిందుతుల ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐ కృష్ణ, ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.




## మోడల్ స్కూల్‌లో కాళోజికి ఘనంగా నివాళులు

**మునిపల్లి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మునిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌లో సోమవారం ప్రజా కవి కళోజీ 110 జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళాజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వకృత, వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన వ్యాస రచన పోటీల్లో ఫిర్దోస్ ఫాతిమా (6వ తరగతి), చందన (9వ తరగతి), వక్తృత్వ పోటీల్లో గుణావతి (9వ తరగతి), స్రావ్య శ్రీ (6వ తరగతి), చంద్రంపల్లి శివ బాలాజీ (8వ తరగతి), సుహాసిని (7వ తరగతి)లు ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డిచే బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు మోహన్‌రాజ్, బాబు యాదవ్, పద్మావతి, ఉష, వ్యాయామ ఉపాధ్యాయులు మన్సూర్ ఆహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

## ఎన్జీవో భవన్‌లో బిజెపి సభ్యత్వ నమోదు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కార్యకర్త స్థాయి నుంచి నాయకుని స్థాయికి ఎదిగే పార్టీ ఒక్క బిజెపి మాత్రమేనని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్జీవో భవన్‌లో సోమవారం నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇతర పార్టీల తరహాలో బిజెపిలో కుటుంబ రాజకీయాలు ఉండవన్నారు. బిజెపిలో సభ్యత్వం తీసుకోవడానికి న్యాయవాదులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఉత్స హంతో ముందుకు వస్తున్నారని తెలిపారు. సిద్దిపేట గడ్డ నుండే మార్పు మొదలైందని.. పార్లమెంట్ ఎన్నికలు కొంత మంది నాయకులకు కనువిప్పు కలిగించాయన్నారు. మోడీ సర్కారు విద్యారంగ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. దేశ సంస్కృతిని కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు తుంగలో తొక్కయన్నారు. దేశ హితం కోసం పని చేసే పార్టీ బిజెపి అన్నారు. ఎప్పుడు ఎవరూ జైలుకు వెళ్తారో తెలువని పార్టీతో మాకు పొత్తు ఉండదన్నారు. హైడ్రా ప్రకృతి పరిరక్షణకు పని చేయాలన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలన గాడి తప్పిందన్నారు. హైదారాబాద్ పోలీసు కమిషనర్‌ను అసదుద్దీన్ మెప్పు కోసమే బదిలీ చేశారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగాడి మోహన్‌రెడ్డి, బైరి శంకర్ ముదిరాజ్, రామచంద్రరావు, రాచంద్రారెడ్డి, విద్యాసాగర్, నరేష్, మార్కండేయులు, విభీషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎంపి సురేష్ షెట్కార్‌ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

**సిద్ధిపేట అర్బన్, సెప్టెంబర్ 9,ప్రభాతవార్త :** జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్‌ను సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. హైదారాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న ఎంపి సురేష్ షెట్కార్‌ను సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల దాబాల వద్ద మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సీనియర్ నాయకులు నరకుల శివప్ప ఆధ్వర్యంలో సురేష్ షెట్కార్‌కు స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు తూకుంటు నర్సారెడ్డి, నాయకులు తాడూరి శ్రీనివాస్‌గౌడ్, వంగరి నాగరాజు, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## టిపిసిసి నూతన అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఘన సత్కారం

**సిద్ధిపేట అర్బన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర నూతన పిసిసి అధ్యక్షులుగా నియామకమైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ హైదారాబాద్‌లో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వం పేదల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని మహేష్‌కుమార్‌గౌడ్ సూచించినట్లు హరికృష్ణ తెలిపారు. కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం తప్పకుండా గుర్తిస్తుందని తెలిపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసిందని మహేష్‌కుమార్‌గౌడ్ నియామకంతో తెలిపోయిందన్నారు. మహేష్‌కుమార్‌గౌడ్ నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతమై స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. మహేష్‌కుమార్‌గౌడ్‌ను టిపిసిసి అధ్యక్షులు నియమించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్, డీసీసీ మాజీ ఎస్సీసెల్ అధ్యక్షులు బొమ్మల యాదగిరి, సుప్రబాత్‌రావు, కలీం తదితరులు ఉన్నారు.

## ప్రమాదకరంగా మారిన నాయిని చెరువు
### -మరమ్మత్తులు చేస్తున్న అధికారులు


చౌటకూరు శివారులో నాయిని చెరువు దృశ్యం

**చౌటకూరు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు గ్రామ శివారులోని నాయిని చెరువు ప్రమాదకరంగా మారింది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో చెరువులోని వరద నీరు చేరుకుంది. చెరువు వరద నీటితో నిండుకోవడంతో చెరువు అలుగుపై నుంచి నీరు ప్రవహిస్తోంది. అలుగుపై నుంచి రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు మట్టి, కంకర పోసి రహదారిని ఏర్పాటు చేసుకున్నారు. నాసిరకంగా ఉన్న ఆనకట్ట ప్రమాదకరంగా మారింది. ఏ క్షణంలో అయినా ఆనకట్టకు గండిపడే అవకాశాలు కానరావడంతో రైతులు నీటి పారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోగా స్పందించిన అధికారులు ఎక్సకవేటర్‌తో నాసిరకంగా ఉన్న ఆనకట్టపై మట్టి పోస్తూ మరమ్మత్తులు చేపడుతున్నారు.

### పాఠశాలలో కోతుల బెడద.. భయాందోళనలో విద్యార్థులు

**శివ్వంపేట, సెప్టెంబర్9 ప్రభాతవార్త:** చండి ఉన్నత పాఠశాలలో కోతి చనిపోవడంతో కోతుల మందతో పాఠశాలలో వందలాది కోతులు చనిపోయిన కోతి చుట్టుముట్టాయి. స్కూల్‌కు వచ్చిన విద్యార్థులపైకి రావడంతో వారంతా బయటికి వచ్చారు. విద్యార్థులు పరిగెత్తుకుంటూ రావడంతో గ్రామస్థులు గమనించి అక్కడికి చేరుకొని చూడగా పాఠశాల ఆవరణలో ఒక కోతి చనిపోయి ఉంది. విషయం తెలుసుకున్న విద్యాధికారి అక్కడికి చేరుకొని సమస్య పరిష్కరించి విద్యార్థులకు సెలవు ప్రకటించి చనిపోయిన కోతిని ఎంఈవో కారులో తీసుకెళ్లి కోతిని పూడ్చేశారు.


పాఠశాల నుండి ఇంటికి వెళ్తున్న విద్యార్థులు

# ప్రజావాణి విజ్ఞప్తులు సత్వరమే పరిష్కంచాలి

### -ప్రజావాణికి 125 ఫిర్యాలు : కలెక్టర్ రాహుల్ రాజ్


ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్9 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తులు, వినతులు, అర్జీలు, సమస్యలను సంబంధిత శాఖల అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి మొత్తం 125 దరఖాస్తులు రాగా.. అందులో రైతు రుణమాఫీకి సంబంధించిన 40, ధరణికి సంబంధించి 30, పింఛన్లకు సంబంధించి 4, రెండు పడకల గదుల ఇళ్ల కొరకు 8, ఇతరత్రా 43 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఈ మేరకు కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా ఒక్కోదానిని పరిశీలించి సంబంధిత అధికారులను వాటిని అక్కడే అందజేసి ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పరిష్కరించాల్సినందిగా సూచించారు. ప్రజావాణి సమస్యలను పరిష్కరించే విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని, అర్జీలు అందజేసిన వారు తిరిగి రెండోసారి రాకుండా సమస్యలను పరిష్కరించాల్సిందిగా తెలిపారు. దీంతో పాటు సమస్యల పరిష్కారానికి వీలు లేనట్లయితే తదుపరి చర్యల కోసం వారికి అర్థమయ్యే విధంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

### జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో..

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు నేరుగా విన్నవించి పరిష్కరించుకోవడానికి ప్రజలు ఎంతో ఆశతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని వారికి న్యాయం చేయడం అధికారుల కర్తవ్యమని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. దరఖాస్తుల సమస్యలను పరిష్కరించి నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణిపై నమ్మకం పెరగడంతో దరఖాస్తు దారుల సంఖ్య పెరుగుతుందన్నారు. ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో డిఆర్వో నాగ రాజమ్మ, వివిధశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణితో దరఖాస్తులు స్వీకరించిన తహసీల్దార్

**పుల్కల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా వాణితో మండంలోని ఆయా గ్రామాల ప్రజలు అందచేసిన ధరఖాస్తులను ఇంచార్జి తహసీల్దార్ కృష్ణ స్వీకరించారు.




ఆయా గ్రామాలకు చెందిన ముగ్గురు ప్రజావాణితో ధరఖాస్తులు అందచేశారు.

# నిండు కుండలా సింగూరు

### ఆరు రోజుల్లోనే 12 టీఎంసీల నీరు

**పుల్కల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** సింగూరు ప్రాజెక్టు వరద నీటితో నిండు కుండలా మారింది. ఈ మారు పంటల సాగుకు సాగు నీరు అందించరన్న అనుమానాలతో ఉన్న అన్నదాతలు గత 6 రోజులుగా కురిసిన వర్షాలతో ప్రాజెక్టు పరిధిలోని 40వేల ఎకరాల్లో సాగయ్యే పంటలకు నీరు అందిస్తారన్న భరోసా రైతులకు కల్గింది. ప్రాజెక్టు సామర్థ్యం 29.917 టీఎంసిల సామర్థ్యం కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 28.749 టీఎంసిల నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు 4, 6 గేట్లను ఎత్తి 16284 క్యూసెక్కులు, జెన్‌కో ద్వారా 2822 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టులోకి 27192 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. సింగూరులోకి వరద నీరు వస్తుండటంతో అన్నదాతల్లో ఆనందం రెట్టింపవుతోంది.

### ఆయకట్టకట్ట కింద 40వేల ఎకరాలు...

సింగూరు ప్రాజెక్టు కింద ఎడవ, కుడి కాలువల ద్వార సుమారుగా 40వేల ఎకరాలకు సాగు నీరు విడుదల చేస్తూ ఉంటారు. ప్రాజెక్టు ఎడమ కాలువ కింద అందోలు, పుల్కల్ మండలాల్లోని 38వేల ఎకరాలు, కుడి కాలువ కింద సదాశివపేట, మునిపల్లి మండలాల్లోని 2వేల ఎకరాల ఆయకట్టు ఉంది. కాలువలకు సమీపంలోని భూములు సైతం సాగులోకి రానున్నాయి. భూగర్భ జలాలు రెట్టింపు అయ్యే సూచనలు కానవస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టుపై ఆదారపడ్డ రైతులు ప్రాజెక్టు వరద నీటితో నిండిపోవడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నిండుకుండలా ప్రాజెక్టు మారడంతో మరో రెండు మూడేళ్ల పంటల సాగుకు డోకా లేదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### 6రోజుల్లోనే నిండుకున్న ప్రాజెక్టు...

వర్షాకాలం ప్రారంభం అయిన నుంచి అనుకున్న మేర వర్షాలు కురువకపోవడంతో ప్రాజెక్టులోకి వరద నీరు చేరుకోకపోవడంతో అన్నదాలు అయోమయానికి గురైనారు. పంటల సాగుకు సాగు నీరు అందవేమోఅన్న అనుమానాలతో రైతులు దిగాలు చెందారు. అయితే గత 6 రోజులుగా ఏకదా టిగా భారీ వర్సాలు కురియడంతో ప్రాజెక్టులోకి వరద నీరు చేరుకుని ప్రాజెక్టు నిండిపోయింది. ఆరు రోజుల్లోనే 12 టీఎంసిలనీరు వచ్చి చేరినట్లు రికార్డులు ధృవీకరిస్తున్నాయి. గత నెల 31న ప్రాజెక్టులో 16313 టీఎంసిల నీరు ఉండగా ఆగస్టు 1 నాటికి 17495 టీఎంసిలు, ఆగస్టు 2న 19499 టీఎంసిలు, 3న 21948, 4న 26318, 5న 28749ల టీఎంసిల నీరు ప్రాజెక్టులోకి చేరుకుంది. ప్రాజెక్టు నుంచి దిగువకు రెండు గేట్లు ఎత్తి జెన్‌కో ద్వారా 19వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

### -కలిసొచ్చిన సెప్టెంబరు సెంటిమెంట్

సెప్టెంబరు మాసంలోనే సింగూరు ప్రాజెక్టు నిండుతుందని గత కొన్నేండ్లుగా ప్రజల్లో, అధికారుల్లో సెంటిమెంట్ దాగిఉంది. సెప్టెంబరు మాసంలో ప్రాజెక్టులోకి వరద నీరు చేరకుంటే ఆ ఏడు పంటలకు సాగు నీరు అందదని రైతులు అనుమానిస్తూ ఉంటారు. ఈ మారు సెప్టెంబరు మాసంలో ప్రాజెక్టు నిండు కుండలా మారడంతో ప్రజల, అధికారుల సెం టిమెంట్ నిజమేనని మరో మారు రుజువు అయింది. ఏదేమైనా ప్రాజెక్టు నిండుకుండలా మారదంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


సింగూరు ప్రాజెక్టు దృశ్యం

# సంగారెడ్డిపట్టణ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డిబ్యూరో సెప్టెంబరు 9 ,ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణం పూర్తిస్థాయి అభివృద్ధికి ప్రణాళీకలు రుపోందించాలని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.సోమవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో సంగారెడ్డి పట్టణ అభివృద్ధిపై ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి,మున్సిపల్, ఇరిగేషన్,రోడ్లు, భవనాలు, ట్రాన్స్‌కో,తదితరశాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. ఈసందర్బంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ హైదరబా ద్ పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న సంగారెడ్డి పట్టణం గత పది సంవత్సరాలలో అభివృద్ధిలో వెనకబడిపోయిందన్నారు.సంగారెడ్డి పట్టణం,సిద్దిపేట, వరంగల్ పట్టణాలల్లా, అభివృద్ధి చెందేలా ప్రణాళీకలు రుపోందించాలని సంబందితశాఖల అధికారులను మంత్రి అదేశించారు.పట్టణ సుందరీకరణ,చెరువుల అభివృద్ధి, మినీ ట్యాంక్‌బండ్,పట్టణంలో బటర్‌ప్లై లైట్లు, పార్కుల ఏర్పాటు తదితర అభివృద్ధి పనుల ప్రణాళీకలు, రుపోందించాలని అన్నారు.ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిపై బట్ ఫ్లై లైట్లు ఏర్పాటుచేయాలన్నారు.వాటి నిర్వాహణను మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి అన్నారు.పట్టణంలో పచ్చదనం పెంపోందించడం కోసం మున్సిపల్ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.ఎఫ్‌టిఎల్‌లో నిర్మాణాలు జరగకుండా చూడలాన్నారు.సమావేశంలో జిల్లాలోని వివిదశాఖల అధికారులతో పాటు,సంగారెడ్డి మాజీశాసన సభ్యులు జగ్గారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

### రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

### ముంపు బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్సాలతో ఏర్పడిన ముంపుతో అవస్థలు పడ్డ బాధితులను ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా అన్నారు. వర్షాల కారణంగా వరద నీరు ఇండ్లలోకి చేరిన జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని రెవిన్యూ, శ్రీ చక్ర కాలనీలను మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ వరద నీరు కాలనీల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. పట్టణానికి ఆనుకుని ఉన్న ఎర్రకుంట, చంద్రయ్య కుంటలలో వరద కాలువలు పూడుకుపోవడంతో, ఎర్రకుంట తూము చిన్నగా ఉండటంతో అధిక వర్షాలు వచ్చినప్పుడు వరద నీరు బయటకు పోయే మార్గం లేక కాలనీలోకి వరద నీరు వస్తున్నట్లు తెలుస్తోందన్నారు. చెరువుల్లో మరమ్మత్తు పనులు చేయించి వరద నీరు కాలనీల్లోకి పోకుండా చూడాలన్నారు. కాలనీ వాసులతో మంత్రి ప్రత్యక్షంగా మాట్లాడి సమస్య పునరావృతం కాకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నీటి పారుదల శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.


వరద ముంపు బాధితులతో మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా


కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

## తెలుగు సాహితీ రంగానికి కాళోజీ సేవలు మరువలేనివి
### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్9 ప్రభాతవార్త:** తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కాళోజి 110వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన పాల్గొన్నారు. కలెక్టర్ రాహుల్ రాజ్ కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని, తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితలతో ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడుగా అభివర్ణించారు. భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్‌తో సన్మానింపబడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. తెలంగాణ భాష, యాస వేళాకోళానికి గురైతే బాధపడి ప్రత్యేక తెలంగాణను సమర్థించి పోరాటం చేశారన్నారు. కాళోజీ గొప్ప మానవతావది, వైతాలికుడని, స్వచ్ఛమైన మనిషి అని కొనియాడారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి మాన్య, తెలంగాణ రచయితల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షురాలు కవిత, సెక్రటరీ సంతోష్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీలతో రైతులకు అన్యాయం చేయొద్దు
### -కలెక్టరేట్ ముందు రైతులతో కలసి ఎమ్మెల్యే ధర్నా


సంగారెడ్డిలో కలెక్టర్ కార్యాలయం ముందు మండల రైతులతో కలిసి ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని డప్పూర్, వడ్డి, మల్గి గ్రామాల శివారులో ఫార్మా కంపెనీల ఏర్పాటుతో రైతులకు అన్యాయం చేయవద్దని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు డిమాండ్ చేశారు. 3 గ్రామాల శివారులో ఫార్మ కంపెనీ ఏర్పాటుకు రైతుల జీవనాధారం అయిన సారవంతమైన భూములను తీసుకోవడం సరికాదని, భూములు తీసుకుంటే రైతుల జీవనం సాగేదెలా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. సోమవారం ఆయా గ్రామాల రైతులతో కలిసి జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో కలెక్టర్ కార్యాలయం ముందు ఎమ్మెల్యే ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్‌లు మాట్లాడుతూ మూడు గ్రామాల శివారులో 2003 ఎకారాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తగదని హెచ్చరించారు. వ్యవసాయమే జీవనాధారం అయిన భూముల్లో కాలుష్య కర్మాగారాలు స్థాపిస్తే ప్రజలు జీవనం సాగేదెలా అని నిలదీశారు. కాలుష్యంతో మూగజీవాలు మృతిచెందుతాయని, ప్రజలు ఆనారోగ్యానికి గురవుతారని, భూగర్భ జలాలు కాలుష్యం కావడంతో పంట ఎలా పండుతాయని ప్రశ్నించారు. మండలంలో ఫార్మా కంపెనీ కర్మాగారం పనులు ఆపేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మున్నూర్ రవీందర్, మాజీ సొసైటీ చైర్మన్ ఎల్గోయి సుభాష్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు రవి, శ్రీపతి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### కారు బైక్ ఢీ.. ఒకరి మృతి

**పాపన్నపేట, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** కారు బైక్ ఢీకొన్న సంఘటలో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామ శివారులో ఆదివారం రాత్రికి చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఘనపూర్ మండల పరిధిలోని చౌట్లపల్లి గ్రామానికి చెందిన చీమల గణేష్ (26) ప్రయివేటు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడన్నారు. ఆదివాంర ఐసీఐసిఐ బ్యాంక్ వద్ద సెక్యూరిటీ గార్డుగా బాధ్యతలు నిర్వహించేందుకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో ఏడుపాయల కమాన్ వైన్స్ నుంచి రాఘవేందర్ కారులో మెదక్ వెళుతూ ఎల్లాపూర్ గ్రామ శివారులో సత్య సాయి రైస్ మిల్లు వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొన్నాడన్నారు. ద్విచక్ర వాహనాన్ని తోలుతున్న గణేష్ ప్రమాదానికి గురై అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

### పోలీస్ హోంగార్డుకు 51వేల ఆర్థిక సహాయం

**ఝరాసంగం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ హోంగార్డు జి మొగులయ్యకు సోమవారం 51వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. మొగులయ్య ఆదివారం రాత్రికి ఇంటి వద్ద అస్వస్థతకు గురై చికిత్స నిమిత్తం ఆసుపత్రికి చేరారు. చికిత్స నిమిత్తం శ్రీ కేతకి ఆలయ ఈఓ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది 51వేల రూపాయలను మొగులయ్య చికిత్స కోసం కుటుంబ సభ్యులకు సోమవారం అందచేశారు.


పోలీసు హోంగార్డుకు ఆర్థిక సహాయం అందచేస్తున్న దృశ్యం


కళాకారుల నృత్యప్రదర్శనల్లోని దృశ్యాలు

## రసరమ్యం కూచిపూడి నృత్యం

**నాంపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** ప్రముఖ సమృద్ధి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ సంస్థ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యాభవన్ వేదికలో సంస్థ 8వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని రసరమ్యం, నవరస భరితంగా సంస్థ శిష్యులచే అద్భుతంగా ప్రదర్శింపబడిన కూచిపూడి నృత్య సంధ్య సంస్థ వ్యవస్థాపకురాలు, ప్రముఖ నాట్యగురువు సంగీత చంద్రశేఖర్‌కు అంకితమిచ్చారు. ఈనాటి సాంస్కృతిక ప్రదర్శన నృత్యసంధ్యలో కళాకారులు ముందుగా ఎలాంటి విఘ్నాలు కలుగకూడదని గణేషుడిని రంగపూజ, వినాయకకౌత్వంతో అంశాలతో స్తుతించుకొని శ్రీవిఘ్నరాజం భజే; దశావతార శబ్దం; జతిస్వరం; మండూకశబ్ధం; మాధవ మమవ తరంగం తదితర అంశాలను గురువు సంగీత చంద్రశేఖర్ నట్టువాంగం, స్వేతప్రసాద్ గాత్రం, రేణుకప్రసాద్ మృదంగం, చందర్‌రావు వయోలిన్, ఉమావెంకటేశ్వర్లు వేణువు, వాచస్పతి రిథమ్స్‌ల అద్భుత సంగీత సహకారంతో హావభావలు, సందర్భోచిత ముఖకవళికలతో నృత్యవిన్యాసం కావించి విచ్చేసిన అశేష నాట్యప్రియులు, ఔత్సాహిక కళాప్రియులను అబ్బురపరిచి మంత్రముగ్ధులనుచేసి ప్రశంసలు, శుభాశీస్సులు అందుకున్నారు.

### ఎమ్మెల్లార్ఐటిఎంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్


సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు

**దుండిగల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** నగరశివారు దుండిగల్ పరిధిలోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్నిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (ఎమ్మెల్లార్ఐటిఎం) కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో' వైర్‌లెస్ కాగ్నిటివ్ రేడియో సెన్సార్ నెట్‌వర్క్స్ ఫర్ నెక్స్ట్‌జెన్ కమ్యూనికేషన్ సిస్టమ్‌పై ఆరు రోజుల పాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్‌ను సోమవారం ప్రారంభమైంది. ఈ సదస్సులో కాగ్నిటివ్ రేడియో, సెన్సార్ నెట్‌వర్క్స్ పరిజ్ఞానాల్లో అభివృద్ధిపై చర్చించడంతో పాటు ఆధునాతన సాంకేతికపై అవగాహన కల్పిస్తారు. వివిధ కళాశాలల నుండి 100మందికి పైగా అధ్యాపకులు హాజరయ్యే సదస్సులో సాంకేతిక పరిజ్ఞానంపై విశిష్ట అనుభవనం కలిగిన నిపుణలు రాబోవు సాంకేతిక, అందిపుచ్చుకోవాల్సిన కీలకమైన అంశాలను సువివరంగా తెలియజేస్తారు. కార్యక్రమంలో డైరెక్టర్ డా.పి.శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.ఆర్.మురళిప్రసాద్, కో-ఆర్డినేటర్లు డా.శ్రీనివాస్, డా.ఐ.అడుంబాబౌ, డా.జి.అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల వ్యర్థాల చికెన్ షాపు తొలగింపు

**బేగంపేట సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** బేగంపేట ప్రకాశం నగర్ అర్థం మజీద్ సమీపంలో నివాస గృహాల మధ్య ఏర్పాటు చేసిన కోళ్ల వ్యర్థాల దుకాణాన్ని కొందరు నిర్వహిస్తున్నారు.దీంతో పరిసరాల నివాసాల గృహాల వారు, మజీద్‌కు వెళ్లే వారు,పాఠశాలకు వెళ్లే చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.ఈ విషయాన్ని స్థానికులు ప్రకాశంనగర్ ఎక్స్‌టెన్షన్ బస్తీ అధ్యక్షులు షేక్ గౌస్ దృష్టికి తీసికెళ్లారు.స్థానికులతో కల్సి ఆ దుకాణాన్ని పరిశీలించిన షేక్ గౌస్ స్థానికులకు అక్కడి పరిస్థితి చూసిన తర్వాత అవాక్కయ్యారు.అక్కడ కోడిమాంసాన్ని విక్రయించకుండా కోళ్ల ఎముకలు, పాడైపోయిన కోళ్ల స్కిన్, చనిపోయిన కోళ్లను గమనించారు. వెంటనే గౌస్ ఈ విషయాన్ని సంబంధిత యజమాని దృష్టికి తీసికెళ్లారు.నివాస గృహాల మధ్య కోళ్ల వ్యర్థాలు విక్రయిస్తున్న విషయాన్ని సంబంధిత షాపు యజమాని దృష్టికి తీసికెళ్లారు.విషయం తెల్సుకున్న షాపు యజమాని వెంటనే దుకాణాన్ని ఖాళీ చేయాలని నిర్వహకుడికి తెలియజేసారు.నివాస గృహాల మధ్య కోళ్ల వ్యర్థాల దుకాణాన్ని వెంటనే తొలగింపచేసారు.దీంతో ప్రకాశం నగర్ వాసులు,సమీప నివాస గృహాల వారు షేక్ గౌస్ ని అభినందించారు.

### పారిశుద్ధ్య కార్మికులకు పుష్‌కార్ట్స్ పంపిణీ


పుష్ కార్ట్స్ అందచేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** పారిశుధ్య కార్మికులకు (పుష్ కార్ట్స్) చెత్త సేకరణ పరికరాలను అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అందచేశారు. సోమవారం అంబర్‌పేట్ మున్సిపల్ గ్రౌండ్లో జరిగిన ఈ కార్యక్రమంలో కాలేరు వెంకటేష్ పాల్గొని పారిశుధ్య కార్మికులకు పరికరాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమాలను మెరుగుపరచడంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు పుష్‌కార్ట్స్ అందచేయటం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో ఏఎంహెచ్‌ఓ హేమలత, డీఎంసీ మారుతి దివాకర్, అధికారి రజిత, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలిక వసతుల మెరుగుకు పెద్దపీట

### - రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

**నార్సింగి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో మౌలిక వసతుల మెరుగుకు పెద్దపీట వేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 1, 2,5,13,14,15,16.వ వార్డులలో రూ.కోట్టి 87లక్షల అభివృద్ది పనులను మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, కమీషనర్ శరత్‌చంద్ర, కార్పోరేటర్లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ, సీసీరోడ్లు, మంచినీటి పైప్‌లైన్‌లు, వీధిదీపాలు, స్మశానవాటికలు, పార్కులు, జిమ్ వంటి వాటికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు వివరిం చారు. ఎన్నికలవేళ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని ఆచరణలో చేసి చూపిస్తున్నామన్నారు. ప్రజలిచ్చిన అధికారంతో ప్రజల ఇబ్బందులు దూరం చేస్తున్నామన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉండే నేతలనే ప్రజలు ఎన్నికలలో తమ ప్రతినిధులుగా ఎంపిక చేసుకుంటారన్నారు. పదవులు పొందిన తరువాత ప్రజలను మరిచిపోతే ఎన్నికల్లో వాతలు పెడ్తారని పేర్కొన్నారు. అభివృద్ది విషయంలో రాజకీయాలకు పోకుండా అందరం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పోరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధిపనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మేయర్ లతాగౌడ్

# వరద బాధితులను ఆర్థికంగా ఆదుకోవాలి

**ముషీరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** వరదలతో నష్టపోయిన కుటుంబాలకు పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించి, ఆదుకోవాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. సోమవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో జరిగిన అపార నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ బృందాన్ని పిలిపించి, నిధులు మంజూరుచేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం, మహబూబాబాద్,వరంగల్ జిలల్లాలలో ఎడతెరిపి లేని వర్షాలు, తుఫాను, వరదల వల్ల ప్రజా జీవనం అస్తవ్యస్తం అవుతూఉంటే మేము ముందే తుఫానును గుర్తించామని ముఖ్యమంత్రి చెప్పుకోవటం గొప్ప కాదని, పక్క తెలుగురాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనిమిది రోజులుగా వర్షంలో తడుస్తూ అక్కడే ఉంటూ సహాయ పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి మేము రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ చేశామని ఊదర గొడుతున్నారు తప్ప చేసిందేమీ లేదని, సగం మంది రైతులు రుణమాఫీ ఇవ్వలేదని అక్కడక్కడ నిరసనలు కూడా చేయటం చూస్తున్నామన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి, మభ్యపెడుతూ కాలక్షేపం చేయటం కాంగ్రెస్ నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, బి.రాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పి.సాయిబాబా


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, రమ, శాసనసభ్యులు బీర్లఐలయ్య, నరసింహాలు తదితరులు

### వరద బాధితులను ఆదుకునేందుకు

## సిఎంకు రూ. 10 లక్షల చెక్కు అందజేత

**బేగంబజార్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** అకాల వర్షాల తెలంగాణ వరదలతో సర్వస్వం కోల్పోయిన తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర కురుమ సంఘం ఆద్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డికి అందచేశారు. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు,ఎ మ్మెల్సీ యెగ్గె మల్లేశం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, కోశాధికారి కట్టమల్లేశం కురుమ, రాష్ట్ర కురుమ విద్యార్థి హాస్టల్ చైర్మన్ కొలుపుల నర్సింహాకురుమ, ప్రధాన కార్యదర్శి చిగుమళ్ల రాఘవేందర్, పుష్పనాగేష్, ట్రస్ట్ బోర్డు సభ్యులు కె.శ్రీనివాస్, రాజ్‌కుమార్‌లు కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి 10 లక్షల చెక్కులను అందచేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్సీ యెగ్గెమల్లేశం మాట్లాడుతూ వరదలకు నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు ప్రత్యేక శ్రద్దలు తీసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి అందచేసినట్లు చెప్పారు.

## రూ.21లక్షల వ్యయంతో సీవరేజ్ అభివృద్ధి పనులకు శ్రీకారం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని కృపారావు లేన్ నుంచి గౌతమి స్కూల్ మీదుగా రూ.21లక్షలవ్యయంతో నూతనంగా నిర్మించితలపెట్టిన సీవరేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్‌తో కలిసి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వాటర్‌బోర్డు డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్‌లు కృష్ణమోహన్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, బిఆర్ఎస్ యువనేత ముఠానరేశ్, డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్, సీనియర్ నేతలు ముఠానరేశ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, పున్న సత్యనారాయణ, పాశం రవి, బిజెపి నాయకులు ఆనంద్‌రావు, వివిఎస్టీ.రాజు, ఉమేశ్, రాజయ్య, దోనేటి సత్యం, సాయికుమార్, నర్సింహా, ప్రకాశ్‌యాదవ్, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, నీరజ్, సంధ్యారాణి, సంయుక్తరాణి తదితరులు పాల్గొన్నారు. గాంధీనగర్ డివిజన్ అభివృద్ధికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కార్పొరేటర్ పావనీ వినయకుమార్‌మాట్లాడుతూ డ్రైనేజీ ఓవర్‌ఫ్లో విషయంలో పలుమార్లు వాటర్‌బోర్డు ఎండినికలిసి వినతిపత్రాన్ని సమర్పించిన ఫలితంగానే నిధులు మంజూరు అయ్యాయన్నారు. డివిజన్‌లో మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.


ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న మమత సంతోష్‌గుప్త దంపతులు

## పిసిసి అధ్యక్షుడు ఆనంద్‌కుమార్‌గౌడ్‌కు సన్మానం

**గన్‌ఫౌండ్రి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** నూతన ప్రదేశ్ కమిటి అధ్యక్షులుగా నియమితులైన ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్త దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను శాలువ కప్పి పూలమాల వేసి సన్మానించారు.

## గణేష్ మండపం వద్ద నిత్యాన్నదానం

**యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** శ్రీవివేకానందనగర్‌లోని రోడ్డు నెంబర్ 5 శ్రీలక్ష్మీగణపతి నిలయం వద్ద కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన మట్టి గణపయ్యకు కమిటి సభ్యులు పూజలు నిర్వహించారు. గత 6సంవత్సరాలుగా ఈ వినాయకుని మండపం వద్ద 9రోజుల పాటు నిత్యాన్నదానం నిర్వహిస్తున్నట్లు కమిటి సభ్యులు పేర్కొన్నారు.

## నృత్యరూపకల్పనపై పరిపూర్ణ అవగాహనతోనే నాట్యం రక్తి : భాగవతుల సేతురామ్

**నాంపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** శాస్త్రీయనాట్యంఒ నృత్యరూపకల్పనపై పరిపూర్ణ అవగాహన ఉంటేనే ఆ నాట్యం రక్తికడుతుందని కేంద్రసంగీత నాటక అకాడమీ, నంది పురస్కారాల గ్రహీత, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, ప్రఖ్యాత నాట్యగురువు డా. భాగవతుల సేతురామ్ అన్నారు. అభినయదర్పణ ఆర్ట్స్ అకాడమి హైదరాబాద్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. భాగవతుల సేతురామ్ గౌరవ అతిథులు నిర్మలాప్రభాకర్, ఆర్.ప్రసన్నరాణి, డా. పి.రమాదేవి, డా. వేలూరి సుమిత్రా పార్థసారథి, డా. యశోదఠాకూర్ తదితరులతో కలిసి పాల్గొని నా నాట్య ప్రస్థానంలో నృత్యరూపకల్పన అనే అంశంపై సోదాహరణగా ప్రతీఒక్కరికీ సులువుగా అర్థమయ్యేరీతిలో ఉపన్యాస ప్రదర్శన కావించారు. తాను నృత్యరూపకల్పన నృత్తంతో మేళవింపు చేసుకునే విధానాన్ని వివరించారు. ఓలేటి రేఖ కార్యక్రమ పర్యవేక్షణ చేయగా డైరెక్టర్ ఓలేటి రంగమణి స్వాగతం పలికారు. ఇందిర గాత్రసహకారం అందించారు. సీతారామ్ శిష్యులు కొన్ని నృత్యాంశాలను ప్రసంగానికి అనుకూలంగా అద్భుత ప్రదర్శన కావించి ప్రశంసలందుకున్నారు.

## అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** అంబర్‌పేట నియోజకవర్గంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. వీధి వీధుల్లో గణపతి బప్ప మోరియా అంటూ నినాదాలు మారుమోగుతున్నాయి.అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సోమవారం పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోల్నాక డివిజన్, గోవిందనగర్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్, నందనవనం కాలనీలో అంబర్‌పేటలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొని అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ బి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 14న పద్మశ్రీ ఎల్లా వెంకటేశ్వరరావుకు సహస్రచంద్రదర్శన మహోత్సవం

**సైఫాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ మృదంగ విద్వాంసులు, పద్మశ్రీ డా. ఎల్లా వెంకటేశ్వరరావు-ఎల్లా త్రిమూర్తులమ్మకు ఈ నెల 14వ తేదీన నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్‌టిఆర్ ఆడిటోరియంలో 'సహస్ర చంద్రదర్శన మహోత్సవం' నిర్వహిస్తున్నామని శ్రీవాణి గిరిజా సంగీత నాటక కళాసమితి తెలిపింది. అలాగే వారిని పద్మశ్రీ చిత్తూరు నాగయ్య, పద్మభూషణ్ డా.పి.భానుమతి, పద్మశ్రీ ఎన్‌టిఆర్, పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు, ప్రముఖ సినీ నటుడు శోభన్‌బాబుల సంయుక్త పురస్కార ప్రదానం, స్వర్ణకంకణంతో ఘనంగా సత్కరిస్తామని, ఆదేవిధంగా ఎల్లా వెంకటేశ్వరరావు కుమారుడు ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు ఎల్లా బాలమురళికృష్ణను సంగీతరత్న బిరుదుతో సన్మానిస్తున్నామని కళాసమితి ప్రతినిధులు చెప్పారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కళాసమితి అధ్యక్షుడు చల్లగాలి (ప్రతి కంఠం) వెంకటరాజు, ప్రధాన కార్యదర్శి చల్లగాలి శారద మాట్లాడుతూ ఆ రోజు సాయంత్రం 6 గంటలకు జరిగే సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొంటారని, సభకు రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షత వహిస్తారని, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేస్తారని, గౌరవ అతిధులుగా జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాస రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కె.ఆర్.సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, డా.మల్లు రవి, ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొంటారని వివరించారు.


మాట్లాడుతున్న చల్లగాలి వెంకటరాజు

# ప్రజల ఆకాంక్షలను నేరవేర్చే పార్టీ బిజెపి:గౌతంరావు

**సైఫాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** బిజెపి ప్రజల ఆకాంక్షలను నేరవేర్చే పార్టీ అని ఆ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డా. ఎన్.గౌతంరావు స్పష్టం చేశారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని వై జంక్షన్ వద్ద 'సంఘాతన్ పర్వ, సదస్యత అభియాన్-2024' పేరిట సెంట్రల్ జిల్లా ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్‌తో కలిసి గౌతమ్‌రావు ప్రారంభించి మాట్లాడారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక పండుగలా అభివర్ణిస్తూ బిజెపిని విస్తరించడానికి, దేశవ్యాప్తంగా దాని సంస్థాగత స్థావరాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో తొలుత ప్రధాని నరేంద్ర మోదీకి సభ్యత్వం ఇచ్చి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఒక గొప్ప కార్యక్రమాన్ని సెప్టెంబరు 2వ తేదీన ప్రారంభించారని ఆయన తెలిపారు. మోదీ నాయకత్వంలో బిజెపి ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందన్నారు. విభిన్న సామాజిక సమూహాలతో సహా ప్రతి వ్యక్తితో కనెక్టయి దేశంలో బిజెపి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి నేతలు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని అప్పుడే పార్టీపై ప్రజలు బలమైన ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.

ఎక్కువగా యువతకు సభ్యత్వం ఇవ్వాలని 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే మోదీ సంకల్పాన్ని నేరవేర్చడానికి బిజెపి సభ్యులుగా ఉన్న యువతరం పార్టీకి అతిపెద్ద బలం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు డా.హరిచరణ్, కార్పొరేటర్ ఉమా రమేష్‌యాదవ్, నాయకులు ఆనంద్‌గౌడ్, వి.చంద్రశేఖర్, కృష్ణగౌడ్, కేశబోయిన శ్రీధర్, సందీప్ సాయి, శ్రీనివాసరావు, డా.శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.


డా.హరిచరణ్ నేతృత్వంలో బిజెపి సభ్యత్వం తీసుకుంటున్న వివిధ ఆసుపత్రుల డాక్టర్లు


వివిధ వేశాదారణలతో అబ్బురపరిచిన చిన్నారులు

## హనుమాన్ స్ట్రీట్‌లోని గణనాధునికి ప్రత్యేక పూజలు

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :** కార్వాన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్దలతో కొనసాగుతున్నాయి. స్థానిక భక్తులు వివిద మండపాలలో కొలువుదీరిన గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. బస్తీలు, కాలనీలతో పాటు వీదివీదిన గణనాధులు కొలువుదీరడం, ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు భజనకీర్తనలు, వివిద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో మండపాల పరిసర ప్రాంతాలతో పాటు బస్తీలు, కాలనీలన్ని ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కార్వాన్‌లోని హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీబ్రహ్మంగారి దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం మూడవరోజు ప్రత్యేక పూజలతో పాటు చిన్నారులతో వివిద వేశాదరణలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. హనుమంతుడి, కృష్ణుడి, గోపిక వేశాదరణలతో చిన్నారులు అబ్బురపరిచారు. సాంస్కృతిక కార్యక్రమాలలో సాయి సృజన్, సాకేత్, మధుమిత్, ప్రేష, శ్రీలేఖియా, లక్ష్మి, కుసం రుషిక, వంశిక హాశ్వంత్‌లుతో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## వినాయకుడికి బిఆర్ఎస్ నేతల పూజలు

**అఫ్జల్‌గంజ్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జాంబాగ్ సిక్కు గల్లీలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమకు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్ కుమార్‌గౌడ్, నరేందర్‌యాదవ్, ఆశీష్‌కుమార్‌యాదవ్, భజరంగ్‌దళ్ నాయకులు విరేందర్‌లు పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు బజ్జన్‌సింగ్, నరేష్‌గౌడ్‌లు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

## అభివృద్ధి విషయంలో రాజకీయాలు సరికాదు


పీరంచెరువులో నిరసన వ్యక్తం చేస్తున్న స్థానిక కార్పొరేటర్

**నార్సింగి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలోనూ రాజకీయాలు చేయడం సరికాదని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ 13వ,వార్డు కార్పొరేటర్ రావులకోళ్ల మాలతీ నాగరాజు పేర్కొన్నారు. సోమవారం 13.వ,వార్డులో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంను సమయానికి పది నిమిషాల ముందే ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మేయర్ లతా గౌడ్ ప్రారంభించారు. వెంటనే అక్కడికి చేరుకున్న స్థానిక కార్పొరేటర్ మాలతీ నాగరాజు నా డివిజన్ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులను నేను రాకముందే ఎలా ప్రారంభిస్తారని, ఇదేమి పద్దతి అని ఎమ్మెల్యేను నిలదీశారు. అధికారులు ఉదయం పదిన్నర గంటలకు రావాలని మాకు సమాచారం ఇచ్చారని, అంతకుముందే వచ్చి కొబ్బరికాయలు కొట్టి ఎలా వెళ్తారని ప్రశ్నించారు. గతంలో అనేక మార్లు ఎమ్మెల్యే రావడం ఆలస్యమైనా చాలా సమయం వేచి ఉన్నామని, ఇలా ప్రవర్తించలేదన్నారు. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయడం ఎమ్మెల్యేస్థాయికి తగదని, ఎమ్మెల్యే, మేయర్ తీరు పట్ల మాలతీ నాగరాజు రోడ్డుపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అవమానంపట్ల ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేస్తానని ఆమె చెప్పారు.

## తెలంగాణ కోసం సర్వస్వాన్ని అర్పించిన అక్షర తపస్వి కాళోజీ : కస్తూరి నరేందర్‌ముదిరాజ్

**నార్సింగి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** తెలంగాణ కోసం సర్వంను అర్పించిన అక్షర తపస్వి, పద్మ విభూషన్ కాళోజీ అని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం కాళోజీ జయంతి వేడుకలను మణికొండ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చైర్మన్, కమీషనర్ ప్రదీప్ కుమార్, కార్పోరేటర్లు కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి, భాషకు జరుగుతున్న అన్యాయంను తన పదునైన అక్షర పదాలతో పాలకులను విమర్శించారన్నారు. నిరంతరం ప్రజల పక్షాన్నే నిలిచి స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన కాళోజీ ఆశయ సాధనకు నేటి యువత నడుం బిగించాలన్నారు. కేవలం ఆయన జయంతి, వర్ధంతి వేడుకలు జరుపుకోవడం కాదని, ఆయన ఆశయాలను కూడా ముందుకు తీసుకెళ్లడంలో ముందుండాలని సూచించారు. కవులు చాలా మంది ఉంటారని, కానీ ప్రజాకవులు చాలా కొద్ది మంది ఉంటారని, అలాంటి వారిలో కాళోజి అగ్రభాగంలో ఉన్నారని నరేందర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


కాళోజి జయంతి వేడుకలను జరుపుకుంటున్న కస్తూరి నరేందర్

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** అశోక లేలాండ్ వాహనంలో అతివేగంగా వెళ్లి డివైడర్‌ను ఢీకొన్న వ్యక్తికి తీవ్రగాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందగా, మరో ఇద్దరు చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..జార్ఖండ్ ప్రాంతానికి చెందిన ధనేశ్వర్‌యాదవ్(40) నాలుగు నెలల కిందట నగరంలోని గుండ్లపోచంపల్లిలోని చెర్మాస్ కంపెనీలో రోజువారి కూలీగా చేరాడు. ఆదివారం సెలవు కావడంతో కంపెనీకి సంబంధించిన అశోక లేలాండ్ వాహనంలో కొంపల్లిలో కూరగాయలు తీసుకువచ్చేందుకు మరో ఇద్దరు కార్మికులతో కలిసి వెళ్లాడు. తిరిగి వచ్చే క్రమంలో వెనక వస్తున్న అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా అతి వేగంతో ముందుకు వెళ్లాడు. దీంతో దూలపల్లిలోని నాగార్జున డ్రీమ్ వ్యాలీ వద్ద రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టి తీవ్రగాయాలపాలయ్యారు. స్థానికులు హుటాహుటీన సుచిత్రలోని వెలనెస్ ఆసుపత్రికి తరలించారు. కాగా ధనేశ్వర్‌యాదవ్ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందగా మరో ఇద్దరు వ్యక్తులు చికిత్స పొందుతుండగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాచుపల్లిలో అదృశ్యమైన బాలుడి ఆచూకి లభ్యం..

**కొంపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** ఆదివారం ఉదయం 6:30 గంటల సమయంలో రాజీవ్ గృహకల్ప, బాచుపల్లికి చెందిన కిరన్ సాయి (13) తల్లిదండ్రులకు చెప్పకుండా బయటికి వెళ్ళి తిరిగి రాకపోయే సరికి బాలుడి తల్లి కృష్ణవేణి ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని 10 గంటల వ్యవధిలో చాకచక్యంగా వ్యవహరించి బాలుడు ఖైరతాబాద్ వినాయకుడి దగ్గర ఉన్నట్లు గుర్తించి బాచుపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ రెండు టీమ్‌లు ఏర్పాటు చేసి అదృశ్యమైన బాలుడిని ట్రేస్‌ఔట్ చేసి ఆదివారం రాత్రి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా బాచుపల్లి పోలీసుల పనితీరును కూకట్‌పల్లి డివిజన్ ఏసీపీ ప్రశంసించారు.

# ఎమ్మెల్యే నాగేందర్ రాజీనామా ?



* ప్రతిపక్షాల విమర్శలకు చెక్ చెప్పాలని కాంగ్రెస్ పెద్దల కీలక నిర్ణయం..
* హైకోర్టు కీలక నిర్ణయంతో ఇపుడు మరింత ఊపందుకున్న రాజీనామా చర్చలు..
* ఇప్పటికే ఏఐసీసీ పెద్దల దృష్టికి రేవంత్ తీసుకెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం
* నాగేందర్ దూకుడుకు కళ్ళెం వేయాలని పార్టీలో ఓ వర్గం పట్టు..

**పంజగుట్ట, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లో చర్యలు తీసుకోవాలని హైకోర్టు స్పీకర్‌ను ఆదేశించిన నేపథ్యంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ భవితవ్యంపై మళ్లీ ఊహాగానాలు జోరందుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్‌నుండి కాంగ్రెస్‌కు జంప్ అయిన వారిలో దానం నాగేందర్ మొదటివాడు. పార్టీ ఫిరాయించడమే కాకుండా గత పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్ధిగా సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. అయితే పార్టీ మారినప్పటి నుంచి నాగేందర్ దూకుడుగా వ్యవహరిస్తూ నగర రాజకీయాలలో సంచలనంగా మారుతూ వస్తున్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ నేతలపై చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్నే లేపాయి. తర్వాత గురుబ్రహ్మ నగర్ స్థల వివాదంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ విషయంలో చేసిన వ్యాఖ్యలు, అనంతరం జుబ్లీహిల్స్ పోలీసు స్టేషన్లో అధికార పార్టీకి అనుబంధ సభ్యుడిగానున్న నాగేందర్ పైనే హైడ్రా అధికారుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు కావడం తీవ్ర సంచలనంగా మారాయి. ఖైరతాబాద్ నియోజకవర్గంలోనూ పాత కొత్త నాయకులను సమన్వయం చేసుకోకపోవడంతో ఎమ్మెల్యే నాగేందర్ పెద్దగా దృష్టి పెట్టకపోవడంతో ఒకరిపై ఒకరు కారాలు, మిరియాలు నూరుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో గత ఎన్నికలలో పనిచేసిన సీనియర్ నాయకులకు ఆయా డివిజన్‌లలో తగిన ప్రాధాన్యత ఇవ్వడంలేదని, కొత్తగా బీఆర్ఎస్ నుంచి తన వెంట వచ్చిన వారికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు ఆయా డివిజన్‌లలో అంతర్గతంగా వినబడుతున్నాయి. అంతేకాకుండా నాగేందర్ పార్టీ మారేవరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి వర్గం నాగేందర్ వ్యవహారశైలి పట్ల ఒకింత కినుకుగా ఉన్నారు. తమకు ప్రాధాన్యత లభించడంలేదనే వ్యాఖ్యలు వారు బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. తమ కార్యకర్తలను తరచుగా పోలీసు స్టేషన్‌కు పిలిపించుకుని వేధింపులకు గురిచేస్తున్నారని విజయారెడ్డి ఈ మధ్యే పంజగుట్ట పోలీసులపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటీ చేసిన తమ అనుచరుల పట్ల ఈ విధంగా పోలీసులు వ్యవహరించడం పట్ల వెనుక ఎవరి ఆదేశాలు ఉన్నాయోనని ఆమె పోలీసుల తీరుపై అపుడు విరుచుకుపడ్డారు. దీంతో నాగేందర్‌కు, విజయారెడ్డికి మధ్య అంతర్గతంగా ఆధిపత్య పోరు నడుస్తుందని పలువురు కాంగ్రెస్ డివిజన్ల నాయకులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

**సిఎం రేవంత్‌రెడ్డి పట్టుబట్టి మరీ...**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత నగరంలో ఒక్క సీటు కూడా గెలవకపోవడం ఆయనకు పెద్ద లోటుగానే భావిస్తూ వచ్చారు. ఇదే సమయంలో మొదటిసారిగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ రేవంత్‌రెడ్డి వర్గంలోని ముఖ్యులతో టచ్‌లోకి రావడం...కాంగ్రెస్‌లోకి రావడం...వచ్చిన వెంటనే పార్లమెంటుకు పోటీకి అధిష్టానం అనుమతి ఇవ్వడం, ఓటమి పాలవ్వడం చకచకా జరిగిపోయాయి. అయితే నాగేందర్ దూకుడు స్వభావం తెలిసిన కొందరు కాంగ్రెస్ సీనియర్‌లు ఈ విషయంలో రేవంత్‌కు వద్దని వారించినా వినకుండా నాగేందర్ పట్ల సీయం రేవంత్‌రెడ్డి గట్టిగానే మొగ్గుచూపారు. నగరంలో బలమైన క్యాడర్ ఉన్న నాగేందర్‌లాంటి వ్యక్తులు పార్టీలోఉంటే రాబోయే బల్దియా ఎన్నికలకు ఎంతో ప్లస్ అవుతుందని సిఎం భావించి నాగేందర్‌కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. అయితే తర్వాత జరిగిన పరిణామాలు సీయంకు కొంత చికాకు తెప్పించినా నాగేందర్ సమర్థత, నాయకత్వ పటిమ, సిటీలో ఆయనకున్న అభిమానులు తదితర అంశాలను బేరీజు వేసుకుని బలమైన నాగేందర్ లాంటి వ్యక్తులకు మద్దతు ఇవ్వడానికే సిఎం రేవంత్‌రెడ్డి మొగ్గు చూపినట్లు విశ్వసనీయ సమాచారం. దీనిలో భాగంగానే ప్రతిపక్షాలు ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల నుండి వస్తున్న ఎదురుదాడిని వ్యూహాత్మకంగా అడ్డుకట్ట వేయడంతో పాటు నగరంలో కాంగ్రెస్‌కు బలమైన నియోజకవర్గ ప్రాతినిధ్యం అవసరమని భావించిన కాంగ్రెస్ పెద్దలు దానం నాగేందర్ చే రాజీనామా చేయించి మళ్ళీ ఎన్నికలలో విజయం సాధించి బిఆర్ఎస్ ఎదురుదాడికి చెక్ పెట్టాలని కాంగ్రెస్ పెద్దలు వ్యూహం రచించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే తరుణంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో హైకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలు నాగేందర్ రాజీనామా ఊహాగానాలకు ఆజ్యం పోస్తున్నాయి. దానం నాగేందర్ రాజీనామా చేయించే విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు ఇప్పటికే ఏఐసీసీ దృష్టికి తీసుకెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. గణేష్ నిమజ్జనం తర్వాత కానీ ఏ విషయం స్పష్టత వచ్చే అవకాశం లేదని సీనియర్ కాంగ్రెస్ నేత ఒకరు వ్యాఖ్యానించారు.

# గ్రేటర్ అభివృద్ధికి 10,500కోట్లు కేటాయించండి

**కేంద్ర ఆర్థిక సంఘానికి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ వినతి**

**హైదరాబాద్, సెప్టెంబరు 9,ప్రభాతవార్త:** నగర అభివృద్ధికి 16వ ఆర్థిక సంఘం నుంచి 10,500 కోట్లు కేటాయించాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి విన్నవించారు. సోమవారం ప్రజా భవన్‌లో 16వ కేంద్ర ఆర్థిక సంఘం రాజకీయ పార్టీల సమావేశంలో మేయర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ భారతదేశంలోని ప్రధాన నగరాల్లో ఒకటని, వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో పెరుగుతున్న జనాభా అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పన అవసరమన్నారు. ఈ నేపథ్యంలో పౌర సేవలు కోసం పెరుగుతున్న డిమాండ్‌తో జీహెచ్‌ఎంసీలో 10సంవత్సరాల కాలంలో 6 వేల కోట్లు రూపాయల రుణాలతో సుమారు 18వేల కోట్ల మూలధన వ్యయం ఖర్చుచేసిందని తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో 18వేల కోట్లు ఖర్చువుతుందని అన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోనూ నగర ప్రజలకు అనేక విస్తృతమైన సేవలు అందించడం జరుగుతుందని, 16వ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రెండు విభాగాలకు మాత్రమే మంజూరీ చేయాలని సిఫార్స్ చేశారు.7500 కోట్ల రూపాయలతో నగరంలో వినూత్నత ప్రపంచ స్థాయిమౌలిక సదుపాయాలు అందించడం, ప్రధాన రహదారులు మెరుగుపరచడం రోడ్ల నిర్మాణం ప్రణాళిక, స్ట్రామ్ వాటర్ డ్రైన్ నాళాల బలోపేతం, ట్రాఫిక్ సమస్య, వాయు కాలుష్యంతోపాటుగా పట్టణంలో వరదముంపు తగ్గింపు చేయుటకు కృషిచేస్తామని తెలిపారు. 1500కోట్ల రూపాయలతో దం సైక్లింగ్, బయోమిడిమైషన్, బయోమైనింగ్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ వాటర్ రిమెడియేషన్ జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ డిజిటల్ మ్యాప్ సమగ్ర మాస్టర్ ప్లాన్, ప్రాపర్టీ అసెస్మెంట్ కొరకు 250 కోట్లు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ బెస్ట్ అప్లికేషన్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ,సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ కొరకు 250 కోట్లు, పురావస్తు, వారసత్వ సంపద కాపాడుట కొరకు 200 కోట్లు, స్వతహాగా రుణాలు తీసుకున్న నగరాలకు ప్రోత్సాహకం అందించాలని మేయర్ చైర్మన్ డాక్టర్ అరవింద్ పనగరియాను లిఖితపూర్వకంగా విన్నవించారు.


# అక్రమ నీటి వ్యాపారుల నిర్లక్ష్యం...

**రక్షణ చర్యలు లేకుండా భారీ నీటి గుంత.. నీటి గుంతలో పడి 8ఏళ్ల బాలుడు మృతి**

**గచ్చిబౌలి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** అక్రమ నీటి వ్యాపారుల కారణంగా ఎన్నో కుటుంబాలు రోధిస్తున్నాయి. ఇప్పటివరకు అక్రమ నీటి వ్యాపారుల కారణంగా రోడ్డు ప్రమాదాలే చూశాం... కాలం చెల్లిన వాటర్ ట్యాంకర్లు, కనీస అవగాహన లేని డ్రైవర్లతో రోజు కోట్ల రూపాయల వ్యాపారం నడిపిస్తున్న వాటర్ ట్యాంకర్లతో ప్రమాదాలు నిత్యకృత్యం. కాగా అక్రమ నీటి వ్యాపారుల నిర్లక్ష్యం కారణంగా ఓ 8ఏళ్ల బాలుడు మృతి చెందడం విషాదాన్ని నింపింది. అక్రమ నీటి వ్యాపారంకోసం బోర్లవద్ద భారీఎత్తున నీటి గుంతలను తవ్వుతున్న వ్యాపారులు నీటి గుంతల వద్ద రక్షణ చర్యలు తీసుకోకపోవడం బాలుడి మృతికి కారణమైంది. ఆడుకునేందుకు వెళ్లిన 8 ఏళ్ల బాలుడు ప్రమాదవశాత్తు నీటిగుంతలో పడి మృతి చెందాడు. బాలుడు కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులకు తమ కుమారుడు నీటిగుంతకు బలయ్యాడనే వార్త తీరని శోఖాన్ని మిగిల్చింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టినాగులపల్లిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వెంకటేష్ తన భార్య కవిత, ఇద్దరు పిల్లలతో బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి నగర శివారు పరిధిలోని వట్టినాగులపల్లిలో నివాసం ఉంటున్నాడు. వెంకటేష్ కుమారుడు శ్రీనివాస్(8) స్థానికంగా ఉన్న ఓ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో ఇంటి వద్దే శ్రీనివాస్ ఉండిపోగా, వెంకటేష్ తన భార్య కవితలు పనికి వెళ్లారు. ఈ క్రమంలో ఇంటివద్ద ఉన్న వెంకటేష్ స్థానికంగా ఉండే ఇద్దరు స్నేహితులతో కలిసి ఆడుకునేందుకు బయటకు వెళ్లాడు. ఈక్రమంలో ముగ్గురు చిన్నారులు తమ ఇంటి సమీపంలో ఉన్న వాటర్ ట్యాంకర్లకు నీటిని నింపే నీటి గుంత వద్దకు వెళ్లారు. ముగ్గురు ఈత కొట్టాలని అందులోకి దిగగా, నీటి గుంతలో నీళ్ల ఎక్కువగా ఉండడంతో నీళ్లలో మునిగి శ్రీనివాస్ మృతిచెందాడు. శ్రీనివాస్ నీటిలో మునిగిపోవడంతో బయంతో అక్కడి నుంచి పారిపోయిన మిగిలిన ఇద్దరు స్నేహితులు ఇళ్లకు వెళ్లి ఎవరికీ విషయం చెప్పలేదు. కాగా సాయంత్రం పని నుంచి ఇంటికి వచ్చిన వెంకటేష్, కవితలు కుమారుడు కోసం గాలించినా ఫలితం లేకపోయింది. రాత్రి వరకు చూసి కుమారుడు కనిపించకుండా పోయాడని గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సైతం అర్ధరాత్రి వరకు బాలుడి కోసం గాలింపు చేపట్టినా ఆచూకీ దొరకలేదు. కాగా సోమవారం ఉదయం వట్టినాగులపల్లి శివారులో అక్రమ నీటి వ్యాపారం కోసం ఏర్పాటు చేసిన నీటి గుంతలో బాలుడి మృతదేహం గమనించిన స్థానికులు పోలీసులకు, వెంకటేష్ కుటుంబానికి సమాచారం అందించారు. నీటి గుంత వద్దకు వెళ్లి మృతదేహాన్ని బయటకు తీయగా శ్రీనివాస్ మృతదేహంగా కుటుంబ సభ్యులు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా అక్రమ నీటి వ్యాపారం కోసం తీసిన నీటి గుంతలో పడి 8ఏళ్ల బాలుడు మృతిచెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. భారీ నీటి గుంతను తవ్విన ప్రైవేటు నీటి వ్యాపారులు ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోని కారణంగానే తమ కుమారుడు మృతిచెందాడని కుటుంబ సభ్యులు వాపోయారు. కాగా పోలీసులు నీటి వ్యాపార నిర్వాహకుడు సంజీవ రెడ్డి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గణేష్ నిమజ్జనం వేడుకలు

**ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో నేటి నుంచి ట్రాఫిక్ ఆంక్షలు**




నేటి నుంచి ట్రాఫిక్ ఆంక్షలకు సంబంధించి ట్రాఫిక్ పోలీసులు విడుదల చేసిన ఫొటో

**హైదరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** ట్యాంక్‌బండ్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జన కోలాహాలం మొదలవడంతో ఈ ఏడాది ముందుగానే ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మంగళవారం నుంచి ఈ నెల 16వ తేదీ వరకు మధ్యాహ్నాం మూడు గంటల నుంచి రాత్రి నిమజ్జనం ముగిసే వరకు ట్యాంక్ బండ్ పరిసరాలలో ట్రాఫిక్ ఆంక్షలు వుంటాయని సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి.

1. సైలింగ్ క్లబ్ టి. జంక్షన్. కర్బలా మైదాన్ నుంచి వచ్చే వాహానాలను ట్యాంక్‌బండ్ వైపు అనుమతించరు. ఈ వాహానాలను కవాడిగూడ క్రాస్ రోడ్స్ మీదుగా డిబిఆ ర్ మిల్స్, ఇందిరా పార్క్, లిబర్టి వైపు మళ్లిస్తారు.
2. ఖైరతాబాద్ చౌరస్తా. పంజగుట్ట, రాజ్ భవన్ మార్గాల నుంచి వచ్చే వాహానాలను ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్ వైపు అనుమతించరు. ఈ వాహానాలను షాదాన్ కాలే జి మీదుగా లక్‌డికాపూల్ వైపు మళ్లిస్తారు.
3. తెలుగుతల్లి జంక్షన్. అంబేద్కర్ విగ్రహం వైపు నుంచి వచ్చే వాహానాలను ఎన్టీఆర్ మార్గ్ వైపు అనుమతించరు. ఈ వాహానాలను తెలుగు తల్లి జంక్షన్ మీదుగా ఇకా బ్ల్ మినార్ వైపు మళ్లిస్తారు.
4. తెలుగుతల్లి ఫ్లైఓవర్. ఇక్బాల్ మినార్ వైపు నుంచి వచ్చే వాహానాలను ట్యాంక్‌బండ్ వైపు అనుమతించరు. ఈ వాహానాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీదుగా కట్ట మైసమ్మ, ఇందిరా పార్క్ డిబిఆర్ మిల్స్, కవాడిగూడ వైపు మళ్లిస్తారు.
5. డిబిఆర్ మిల్స్. కట్టమైసమ్మ దేవాలయం నుంచి వచ్చే వాహానాలను చిల్డ్రన్స్ పార్క్ వైపు అనుమతించరు. ఈ వాహానాలను డిబిఆర్ మిల్స్, కవాడిగూడ వైపు మ ళ్లిస్తారు.
6. కవాడిగూడ చౌరస్తా. ముషీరాబాద్ నుంచి నుంచి వచ్చే వాహానాలను సైలింగ్ క్లబ్ వైపు అనుమతించరు. ఈ వాహానాలను కవాడిగూడ చౌరస్తా మీదుగా డిబిఆర్ మిల్స్ వైపు మళ్లిస్తారు.
7. నల్లగుట్ట బ్రిడ్జి. మినిస్టర్ రోడ్ మీదుగా వచ్చే వాహానాలను నెక్లెస్ రోడ్ మార్గంలో అనుమతించరు. ఈ వాహానాలను నల్లగుట్ట బ్రిడ్జి నుంచి కర్బలా మైదాన్ వైపు మ ళ్లిస్తారు.
8. నల్లగుట్ట. బుద్ద భవన్ నుంచి వచ్చే వాహానాలను నెక్లెస్ రోడ్ మార్గంలో అనుమతించరు.. ఈ వాహానాలను నల్లగుట్ట బ్రిడ్జి మీదుగా మినిస్టర్ రోడ్ వైపు మళ్లిస్తారు.

ట్రాఫిక్ ఆంక్షల సమయంలో వాహనదారులతో పాటు గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వచ్చే వారు కూడా పోలీసులకు సహకరించాలని విశ్వప్రసాద్ కోరారు.

# 'ఎమర్జెన్సీ' సినిమాను దేశవ్యాప్తంగా నిషేందించాలి

**సైఫాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** బాలీవుడ్ హీరోయిన్, బిజెపి ఎంపి కంగనా రనౌత్ నటించి, దర్శకత్వం, సహ నిర్మాత 'ఎమర్జెన్సీ' చలన చిత్రంలో సిక్కుల మనోభావాలు దెబ్బ తీసేవిధంగా ఉన్నందున తక్షణమే ఆ సినిమాను విడుదల కాకుండా బ్యాన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేదించాలని ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం ఫ్రంట్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఫ్రంట్ ఛైర్మన్ సనాఉల్లాఖాన్, ప్రతినిధులు ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, డా.సర్జన్ సింగ్ తదితరులు మాట్లాడుతూ ఎమర్జెన్సీ సినిమాలో అభ్యంతరకరమైన సన్నివేశాలతో, సిక్కుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉందని, ఈ సినిమాను అన్ని రాష్ట్రా లలో నిషేదించాలని, ఒకేవేళ సినిమాను ప్రదర్శించినట్లయితే ఒక సిక్కు, మైనార్టి వర్గాల పట్ల శత్రుత్వం కలిగించే ప్రమాదం ఉందని, ఆ సామాజిక వర్గాల యువత తిరగబడితే అందుకు ప్రభుత్వాలే బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు. నేటి సినిమాల్లో కొన్నివర్గాలను కావాలని లక్ష్యంగా చేసుకుని నిర్మించడం జరుగుతుందని దీంతో యువత, విద్యార్థులు హత్యలకు పాల్పడుతూ హంతకులుగా మారి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లా లోని జన్నత్ గ్రామంలో శాంతి భద్రతలు క్షీణించి, ఒక వర్గంపై దాడులు జరగడంతో కోట్లాది రూపా యల ప్రభుత్వ ధ్వంసం అయినాయని, అమాయక ముస్లిం మహిళలు, పిల్లలు చనిపోవడం జరిగిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి మతో న్మాద శక్తులపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూడాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సమావేశంలో ఫ్రంట్ నాయకులు పాల్గొన్నారు.

# డెంగీ..పై కార్పొరేట్ కాటు

* రోగులకు అవసరం లేకున్న ప్లేట్‌లెట్లు ఎక్కిస్తున్న వైనం
* రోగుల నుంచి రూ.లక్షల్లో వసూలు
* డెంగీ విజృంభణను సొమ్ము చేసుకుంటున్న యాజమాన్యాలు
* పర్యవేక్షణ లేని ప్రభుత్వ యంత్రాంగం
* జ్వరం రాగానే హడలిపోతున్న జనం

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త** మూడేళ్ల క్రితం కరోనా బాధితులను పీల్చి పిప్పి చేసిన అనేక ప్రైవేటు ఆసుపత్రులు.. ఇప్పుడు డెంగీ రోగుల జేబులు గుల్ల చేస్తున్నాయి. తప్పుడు రిపోర్టుల్లో ప్లేట్‌లెట్ల సంఖ్యను తక్కువగా చూపిస్తున్నాయి. ప్లేట్‌లెట్లు అవసరం లేకపోయినా ఎక్కిస్తూ డబ్బులు గుంజుతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో అనవసరంగా ఫీజులు వసూలు చేయొద్దని వైద్య ఆరోగ్యశాఖ పదేపదే చెబుతున్నా కొన్ని ఆసుపత్రులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రూ.లక్షనుంచి రూ.5లక్షల వరకు వసూలు చేస్తూ రోగుల్ని ఇబ్బందుల పాలు చేస్తున్నాయి.

**పెరుగుతున్న డెంగీ కేసులు...**

రాష్ట్రంలో డెంగీ విజృంభించింది.జ్వరం రాగానే డెంగీ, మలేరియా, టైఫాయిడ్ పరీక్షలన్నీ చేయించుకుంటున్నారు. అయితే నాలుగేళ్ల తర్వాత ఈసారి డెంగీ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని వైద్యవర్గాలు వెల్లడించాయి. అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో కేసులు నమోదయ్యాయి. ఆ తరువాత పెద్దపల్లి, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలోనూ పదుల సంఖ్యలో కేసులు వెలుగు చూశాయి. దీంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు ఇప్పటికే కిటకిటలాడుతున్నాయి. వర్షాలతో పేరుకుపోయిన వ్యర్థాలతో, అపరిశుభ్రమైన వాతావరణంతో మరిన్ని కేసులు నమోదయ్యే ప్రమాదముందని వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. సాధారణంగా ఇతర అనారోగ్య సమస్యలు ఏమీ లేకపోతే ప్లేట్‌లెట్లు 20వేల వరకు తగ్గినా కంగారు పడాల్సిన అవసరం లేదు. అనారోగ్య సమస్యలు ఉన్నప్పుడు మాత్రం 50వేల లోపునకు తగ్గితే జాగ్రత్త వహించాలి. చాలా వరకు కేసుల్లో సాధారణ జ్వరానికి చేసే చికిత్సే చాలని వైద్య నిపుణులంటున్నారు.

**డెంగీ లేకున్నా...**

అయితే డెంగీతో తమ వద్దకు వస్తున్న రోగుల వద్ద పలు ప్రైవేటు ఆసుపత్రులు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. రోగికి 50 వేలకు పైగా ప్లేట్‌లెట్లు ఉన్నా ఐసీయూలో ఉంచి అదనంగా ప్లేట్‌లెట్లు ఎక్కిస్తున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. మూడు నాలుగురోజులు ఉంచుకొని రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేస్తున్నట్టుగా ఫిర్యాదులు అందుతున్నాయి. ఒకసారి ప్లేట్‌లెట్లు ఎక్కిస్తే రూ.15వేల నుంచి రూ.20వేల వరకు బిల్లు వేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. సాధారణ విష జ్వరాలకు కూడా నాలుగైదు రోజులు ఆసుపత్రుల్లో ఉంచుకొని రూ.లక్ష తగ్గకుండా ఫీజులు వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. ఒక డెంగీ ఉన్నా లేకున్నా కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు డయాగ్నోస్టిక్ సెంటర్లు తప్పుడు రిపోర్టులు ఇస్తున్నాయని, ప్లేట్‌లెట్లు ఎక్కువున్నా తక్కువ చేపిస్తున్నాయన్న ఫిర్యాదులు కూడా ప్రభుత్వానికి అందడం గమనార్హం. డెంగీ లేకపోయినా ప్లేట్‌లెట్ల కౌంట్ సరిపడా ఉన్నప్పటికీ ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**తీవ్రతను తగ్గించడం ఎలా...**

డెంగీ జ్వరం వస్తే తీవ్రతను తగ్గించేందుకు చల్లని నీటిలో స్పాంజిని ముంచి రోగి శరీరాన్ని తుడవాలి. కాచి వడపోసిన నీటినే తాగాలి. ఎలక్ట్రాల్ పౌడర్ కలిపిన నీళ్లు, పళ్ళరసాలు ఇవ్వాలి. దీని వల్ల జ్వర తీవ్రత తగ్గి ప్లేట్‌లెట్లు తగ్గడం అదుపులోకి వస్తుంది. రానిపక్షంలో వైద్యుని వద్దకు తీసుకువెళ్లాలి.

**ఐజీఎం పరీక్ష తప్పనిసరి...**

డెంగీకి గురైతే ఉన్నట్టుండి తీవ్రమైన జ్వరం భరించలేని తలనొప్పి వస్తుంది. కళ్లు తెరవడం కష్టంగా ఉంటుంది. చర్మంపై దద్దుర్లు కనిపిస్తాయి. కండరాలు, కీళ్ల నొప్పులు ఉంటాయి. వీటితో పాటు అధిక దాహం, రక్తపోటు పడిపోవడం వంటి లక్షణాలు ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో డెంగీ నిర్ధారించుకోవడానికి వైద్య పరీక్షలే కీలకం. కేవలం ప్లేట్‌లెట్ కౌంట్, డెంగీ స్ట్రిప్ టెస్ట్, సీరమ్ టెస్ట్ వంటి వాటితో దీనిని నిర్ధారించడం శాస్త్రీయం కాదని వైద్య, ఆరోగ్యశాఖ చెబుతోంది. విధిగా ఐజీఎం పరీక్ష చేయించాలి. ప్లేట్‌లెట్లు 20 వేలలోపు పడిపోతే అది ప్రమాదకరం. 15 వేల కన్నా తగ్గితే డెంగీ మరణాలు సంభవిస్తాయి.

**రక్తస్రావం జరిగితే ప్రమాదకరం; డాక్టర్లు**

డెంగీని ముందుగా గుర్తిస్తే 80 శాతం వరకు ఎటువంటి ప్రమాదం లేకుండా చికిత్స పొందవచ్చు. ప్రమాదం లేకుండా చికిత్స పొందవచ్చు. కానీ కొందరికి తీవ్రమైన రక్తస్రావం అవుతుంది. ముక్కు నుంచి కానీ, మలం ద్వారా కానీ, బ్రష్ చేసేటప్పుడు పళ్ల చిగుర్ల మధ్య నుంచి రక్తస్రావం అవుతుంది. ఇలా అధికంగా రక్తస్రావం అయితేనే ప్రమాదకరం. అలాగే మహిళలకు పీరియడ్స్ సమయంలో సాధారణ రక్తస్రావం కంటే ఎక్కువగా అయ్యే అవకాశం ఉంటుంది. దాన్ని వాళ్ళు గుర్తించాలి.అలాంటి సమయాల్లో ప్లేట్‌లెట్ల సంఖ్య 50 వేలున్నా సరే తప్పనిసరిగా ప్లేట్‌లెట్లు ఎక్కించాల్సి ఉంటుంది. రక్తస్రావం లేనప్పుడు 20 వేల వరకు పడిపోయినా ప్రమాదం ఉండదు. ప్రత్యేకంగా ప్లేట్‌లెట్లు ఎక్కించి రోగిని సాధారణ స్థితికి తీసుకురావచ్చు.



## 12 వేల కంచు గంటలతో వినాయ ప్రతిమ

**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** వినాయక చవితి వచ్చిందంటే విభిన్న ఆకారాలు... అబ్బురపర్చే అలంకరణతో గణేష్‌ని ప్రతిమలు మనకు దర్శనమిస్తాయి. ఒక్కొక్కరు ఒక్కోరూపంలో, ఒక్కొక్క రకమైన వస్తువులతో గణపతిని తయారు చేసి వినాయకుడిపై తమ భక్తి భావాన్ని చాటు కుంటారు. సోమవాం రాయి చాందిని షాపింగ్ మాల్లో 12 వేల కంచు గంటలతో, 12 అడుగుల ఎత్తు లో వినాయక ప్రతిమను ఏర్పాటు చేశారు. నగరానికి చెందిన కరిగర్ సంస్థకు చెందిన ఆరుగురు కళాకా రులు 18 గంటలు శ్రమించి ఈ నమూనాను తయారు చేశారు. తొమ్మిది రోజుల పాటు సందర్శకులు వీక్షించడానికి రాయి చాందిని షాపింగ్ మాల్‌లో ఉంటుందని మేనేజరన శ్రీకాంత్ తెలిపారు.



విద్యార్థులకు మెడల్స్ అందజేస్తున్న గరవ్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు

## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

**-గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**హైదరాబాద్, సెప్టెంబరు 9,ప్రభాతవార్త:** భారతదేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని మనదేశాన్ని ప్రపంచ పటంలో ముందుంచాల్సిన బాధ్యత వారిదేనని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఈమేరకు సోమవారం మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో అవినాష్‌గ్రూప్ ఆఫ్ ఇనిస్ట్యూషన్స్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు స్నాతకోత్సవ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్‌తో పాటు పట్టాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టాలు పొందిన విద్యార్థులు కష్టపడి చదవడంతోపాటు వినూత్నంగా ఆలోచిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుతోపాటు ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. విద్యతో దేన్నైనా సాధించవచ్చునని మన దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని అన్నారు. హయ్యర్ ఎడ్యూకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రీ మాట్లాడుతూ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సులకు మంచి డిమాండ్ ఉందని బయటి ప్రపంచంలో మంచిపోటీ ఉందని దానికి అనుగుణంగా విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ బ్రహ్మదేవర అవినాష్, అకడమిక్ డీన్ డాక్టర్ సుశీల కందూరి, డాక్టర్ నీతు సచ్చేవా, డాక్టర్ సావిత్రీదేవి, అలహరిసారి ,మాలాదివి, ఫణిమాల తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీలో పేకాట డెన్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

**22 మంది జూదరుల అరెస్టు...రూ.46.55 లక్షల నగదు జప్తు**



టాస్క్‌ఫోర్స్ దాడిలో పట్టుబడ్డ జూదరులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** నగరంలోని పాతబస్తీలోగల కాలాపత్తర్ ప్రాంతంలో రహస్యంగా కొనసాగుతున్న పేకాట డెన్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం రాత్రి జరిపిన మెరుపు దాడుల్లో 22 మంది జూదరులు అరెస్టయ్యారు. వీరి వద్ద నుంచి 46 లక్షల 55 వేల 810 రూపాయల నగదుతో పాటు ఎనిమిది సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, పేక ముక్కలు జప్తు చేశారు. హైదరాబాద్‌లో ఓ పేకాట డెన్‌లో ఇంత భారీ మొత్తంలో నగదు పట్టుబడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర సోమవారం మీడియాకు వెల్లడించారు. కాలాపత్తర్‌కు చెందిన షేక్ మహమ్మద్ ఖదీర్ (38) రియల్టర్. అయితే ఇందులో పెద్దగా లాభాలు లేకపోవడంతో జూదగాడుగా మారి నిర్వాహకుడుగా ఎదిగాడు. ఈ క్రమంలో తనకు సహకరించేందుకు సహ నిర్వాహకులుగా వట్టేపల్లికి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ నయీం (35), హసన్ నగర్‌కు చెందిన మరో ఆటో డ్రైవర్ షేక్ పాషా (35), ఇదే ప్రాంతానికి చెందిన ఇంకో ఆటో డ్రైవర్ మహమ్మద్ మజీద్ (29)ను నియమించుకున్నాడు. కొన్నేళ్లుగా ఈ ముఠా ట్రై కమిషనరేట్ల లో పలుచోట్ల స్థావరాలు ఏర్పాటు చేసి పేకాట కొనసాగిస్తుండగా ఇదే సమయంలో నేపాల్, శ్రీలంక, గోవాలలోనూ జూదగాళ్లను తరలించి పేకాట నిర్వహించేది. ఈ క్రమంలో జూదగాళ్ల నుంచి దండిగా కమీషన్ తీసుకునేది. కొంతకాలంగా ఈ ముఠా కాలాపత్తర్‌లోని తాడ్‌బంద్ ప్రాంతంలోగల నర్సా రెడ్డి కాలనీలో డెన్‌ను ఏర్పాటు చేసి వారాంతరాలలో పదుల సంఖ్యలో పేకాట రాయుళ్లను పిలిపించి నిరం తరంగా పేకాటను కొనసాగిస్తోంది.

కాగా దీనిపై పక్కా సమాచారం సేకరించిన దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదనపు డిసిపి అందె శ్రీనివాస్ రావు నేతృత్వంలో ఆదివారం రాత్రి దాడి నిర్వహిం చారు. ఈ సందర్భంగా నలుగురు నిర్వాహకులతో పాటు పేకాట ఆడుతున్న మహమ్మద్ సలీం (32), నరసింహ (50), సూర్య నాయుడు (36), రాము గౌడ్ (47), రాఘవేంద్ర (49), అశ్విన్ (36), మల్లిఖార్జున్ (39), నవీన్ (29), శంకర్ బాబు (42), కార్తిక్ (38), ఆనంద్ రెడ్డి (45), నరేష్ కుమార్ (27), మహమ్మద్ మన్సూర్ (43), షేక్ అబ్దుల్ సిరాజ్ (42), వెంకటేష్ (36), ఆయిలేష్ (40), ఛత్రపతి (52), శేఖర్ (35)లు పట్టుబడ్డారు. వీరంతా స మీపంలోని బస్తీలకు చెందిన వారు. వీరంతా చిన్నా చితక ఉద్యోగులు. వీరి వద్ద నుంచి 46 లక్షల 55 వేల 810 రూపాయల నగదుతో పాటు ఎనిమిది సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, పేక ముక్కలు, ఒక నగదు కౌంటింగ్ యంత్రాన్ని జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం కాలాపత్తర్ పోలీసులకు అ ప్పగించారు.